క్లుప్తంగా

రజకులు ఐక్యతగా ముందడుగు వేయాలి


మాట్లాడుతున్న చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్

కనిగిరి రూరల్: రజకులు ఐక్యతగా ముందడుగు వేసి అభివృద్ధి చెందాలని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. మండలంలోని నేలటూరి గొల్లపల్లిలో కనిగిరి ప్రాంతీయ రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉప్పలపాటి కొండయ్య, బొప్పరాజు సుబ్బారావుల అధ్యక్షతన ఆదివారం రజక విద్య వికాస చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నేషనల్ ధోబి మహాసభ అధ్యక్షుడు అన్నవరపు నాగమల్లేశ్వరరావు, బీసీ సమైక్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు అన్నవరపు మస్తాన్, బీటీపీ జిల్లా అధ్యక్షుడు దద్దాల శ్రీనివాసుల యాదవ్, కేటీఆర్ విద్యా సంస్థల అధినేత కుందురు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రజకుల సమిష్టి కృషితో హక్కులు సాధించు కోవాలన్నారు. రజక సంఘ నాయకులు దేపూరి వెంకటేశ్వర్లు, మల్లికార్జున, శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, రవీంద్ర, బూసిరాజు, చందలూరి కాశయ్య, దేవర కొండవెంకటేశ్వర్లు, గంజరపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

12న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

వలేటివారిపాలెం: మండలంలోని శాఖవరం గ్రామ సచివాలయం ప్రాంగణంలో ఈ నెల 12న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ షేక్ రఫీక్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. శాఖవరం సచివాలయం పరిధిలోని ప్రజలంతా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో గోపూజ, మహానివేదన


మహానివేదనతో ప్రదక్షిణలు చేస్తున్న అర్చకులు, చైర్మన్, ఈఓ

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణ స్వామి ఆలయంలో ఆదివారం గోపూజ, మహానివేదన అర్చకులు మంకాల సత్యనారాయణ, శివప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణస్వామి మూలవిగ్రహమూర్తికి పంచామృతాభిషేకం, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం గోవుకు శాస్త్రోక్తంగా అర్చకులు గోపూజ నిర్వహించారు. భజంత్రీల మేళతాళాల నడుమ మహా నైవేద్యంతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి పొంగలిని స్వామికి నైవేద్యంగా సమర్పించారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ, ఈవో శ్రీగిరిరాజు నరసింహబాబు, కొమ్మినేని వెంకట్రావు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

పోలేరమ్మకు పొంగళ్లు


ప్రత్యేక అలంకరణలో పోలేరమ్మ

జరుగుమల్లి: మండల పరిధిలోని కామేపల్లిలో ఆదివారం పోలేరమ్మ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోలేరమ్మను దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ అర్చకులు శ్రీధర శ్రీనివాస శర్మ పోలేరమ్మను ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఈఓ రావెళ్ల శివశంకర్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

కాల భైరవ స్వామికి ప్రత్యేక పూజలు


ప్రత్యేక అలంకరణలో కాల భైరవ స్వామి

జరుగుమల్లి: మండల పరిధిలోని కె.బిట్రగుంటలో ప్రసిద్ధిగాంచిన కాలభైరవ స్వామి దేవాలయంలో ఆదివారం అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు గూడల శ్రీనివాసులు అభిషేకాల అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. భైరవ హోమం, గణపతి హోమం, లక్ష్మీ హోమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉభయదాతలు చామల ఉదయ శంకర్ రెడ్డి, ఆదిలక్ష్మి దంపతులు అన్నదానం చేశారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ ఇన్‌చార్జి బొందల ఆంజనేయులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం

- కనిగిరి కోటపై వైఎస్సార్ సీపీ జెండాను ఎగురేస్తాం
- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్
- చరిత్రలో నిలిచేలా సిద్ధం సభలు
- సిద్ధం సభకు నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి కదిలిన కార్యకర్తలు


వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దద్దాల నారాయణ, చింతలచెరువు సత్యనారాయణరెడ్డి, వైఎం ప్రసాద్‌రెడ్డి


జెండా ఊపి వాహన ర్యాలీని ప్రారంభిస్తున్న బుర్రా

కనిగిరి రూరల్: బాపట్ల జిల్లా మేదరమెట్ల వద్ద జరిగిన సిద్ధం సభకు కనిగిరి నుంచి భారీగా పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ ఆధ్వర్యంలో నేతలు, కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్లారు. తొలుత పట్టణంలోని చెక్ పోస్టు వద్ద ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వాహనాల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలతో ప్రతి ఇంట్లో సంక్షేమ కాంతులు విరజిల్లుతున్నాయన్నారు. వైఎస్సార్ సీపీ చేపట్టిన సిద్ధం సభల ప్రాంగణాలు జనసందోహంగా మారాతున్నాయన్నారు.

ఓటమి భయంతోనే చంద్రబాబు అపవిత్ర పొత్తులు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎదుర్కొలేకే చంద్రబాబు భయపడి ఎన్నికల్లో అపవిత్ర పొత్తులు పెట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు ఎన్ని పొత్తులు, జిమ్మిక్కులు చేసినా, ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు అతన్ని నమ్మే స్థితిలో లేరన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందచేసి దేశంలో ఆదర్శ ముఖ్యమంత్రిగా సీఎం వైఎస్ జగన్ నిలిచారన్నారు.

సిద్ధం సభలు చరిత్రలో నిలిచిపోతాయి

సిద్ధం సభలు చరిత్రలో నిలిచిపోతాయని రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల చెరువు సత్యన్నారాయణరెడ్డి అన్నారు. పార్టీ శ్రేణులంతా కష్టపడి పనిచేద్దాం.. దద్దాల నారాయణను ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించుకుని జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం అని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి(బన్నీ), మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఏఎంసీ చైర్మన్ సాల్మన్ రాజు, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్ మాణిక్యరావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, వాసవీ సత్ర సముదాయ జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, చింతం శ్రీనివాసుల యాదవ్, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, వీరంరెడ్డి బ్రహ్మరెడ్డి, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, సిద్దారెడ్డి, శ్రీహరిరెడ్డి, పెన్నా ఏడుకొండలు, మూలే గోపాల్‌రెడ్డి, దాసరి మురళీ, కటికల వెంకటరత్నం, మండాది కృష్ణారెడ్డి, మార్తాల వెంకటేశ్వరరెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు పాల్గొన్నారు.


మర్రిపూడి నుంచి సిద్ధం సభకు వెళ్తున్న పార్టీ శ్రేణులు

హనుమంతునిపాడు: బాపట్ల జిల్లా మేదరమెట్లలో ఏర్పాటు చేసిన సిద్ధం సభకు మండలం నుంచి వైఎస్సార్ సీపీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. పార్టీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, ఎంపీపీ గాయం సావిత్రి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, నేతలు భారీగా తరలివెళ్లారు. యూత్ అధ్యక్షుడు భవనం క్రిష్టారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేశపోగు గురుప్రసాదు, మండల రైతు సంఘ అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, వైస్ ఎంపీపీ కొదమల బెంజి, రుద్రపాటి శోభ, రుద్రపాటి రాజు, మండల మహిళా సంఘ అధ్యక్షురాలు కస్తాల బేబి, కస్తాల బాలాజీ, సర్పంచ్ సంఘ అధ్యక్షుడు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి గృహ సారధుల కన్వీనర్ మద్ది తిరుపరయ్య, సర్పంచ్ కత్తి రాజారావు, మాజీ సర్పంచ్ కొండపురెడ్డి నారాయణరెడ్డి, ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి, తానిగుండాల తిరుపతరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, దేవిరెడ్డి వెంకటస్వామిరెడ్డి తదితరుల ఆధ్వర్యంలో తరలివెళ్లారు.

సీఎస్‌పురం(పామూరు): మేదరమెట్ల సిద్ధం సభకు సీఎస్‌పురంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలివెళ్లారు. వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, భూమిరెడ్డి ప్రభంజనా వెంకటరెడ్డి, మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్. బుజ్జి, జేసీఎస్ మండల కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, ముత్యాల భారతీ నారాయణరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, పాలుగుళ్ల మల్లికార్జునరెడ్డి, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు సీహెచ్ రాధాకృష్ణారెడ్డి, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు బొర్రాజు రమణయ్య, పి.సుబ్బరామయ్య, మిరియం రామారావు, వెంకటేశ్వర్లు,అంబాల శేఖర్‌రెడ్డి, పులి చంద్రశేఖర్, వాడా లక్ష్మిరెడ్డి, మేకల బాలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

వెలిగండ్ల: మేదరమెట్లలో జరిగిన సిద్ధం సభకు మండలం నుంచి భారీగా వైఎస్సార్ సీపీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. జెడ్పీటీసీల సంఘ జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రామన తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జల వెంకటరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పొల్లా సుబ్రహ్మణ్యం, సర్పంచ్ టి.సురేష్, నాయకులు వై నాగూర్ యాదవ్, రామన భాస్కర్‌రెడ్డి, టి నవకుమార్, టి నాని, కటికల వెంకటరత్నం, ముక్కు వెంకటేశ్వరరెడ్డి, కె. వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

పామూరు: బాపట్ల జిల్లా మేదరమెట్ల సిద్ధం సభకు మండలం నుంచి వైఎస్సార్ సీపీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ చాంద్‌బాషా, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో తరలివెళ్లారు. కార్యక్రమంలో పార్టీ మండల మాజీ అధ్యక్షుడు అంబటి కొండారెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, యం.అనంతరెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, సిద్ధమూర్తి లక్ష్మీనారాయణరెడ్డి, షేక్. హాజీగౌస్, శ్యామల మాల్యాద్రిరెడ్డి, గంటా రమణయ్య, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

పీసీపల్లి: మేదరమెట్ల సిద్ధం సభకు మండలం నుంచి భారీగా తరలివెళ్లారు. పార్టీ మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి, ఎంపీపీ అత్యాల జపన్య, జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం ఓకేరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు పోలు జయరామిరెడ్డి, ముద్దపాడు సర్పంచ్ మూలె రాజశేఖర్‌రెడ్డి, భూమిరెడ్డి కొండారెడ్డి, యర్రం రెడ్డి మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నేతలు, కార్యకర్తలు తరలివెళ్లారు.

సిద్ధం సభకు తరలిన శ్రేణులు

కందుకూరు: బాపట్ల జిల్లా మేదరమెట్ల వద్ద జరిగిన వైఎస్సార్‌సీపీ సిద్ధం సభకు నియోజకవర్గం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. నియోజకవర్గంలో నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు సిద్ధం సభకు బయలుదేరి వెళ్లారు. ఉలవపాడు, గుడ్లూరు, లింగసముద్రం, వలేటివారిపాలెం, కందుకూరు మండలాలు, కందుకూరు పట్టణం నుంచి భారీ సంఖ్యలో వాహనాల్లో కార్యకర్తలు తరలివెళ్లారు. పట్టణంలో తొలుత భారీ వాహన ర్యాలీ జరిగింది. స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలోని దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం నియోజకవర్గ సమన్వయకర్త, కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ఆర్అండ్‌బీ గెస్టు హౌస్ వద్ద వాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో ప్రజలు సిద్ధం సభకు తరలివెళ్తున్నారని చెప్పారు. పార్టీ కేడర్‌లో ఈ సభలు కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయని, వచ్చే ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిశా నిర్దేశం చేస్తున్నారని వివరించారు.

ఉలవపాడు: మేదరమెట్ల వద్ద జరుగుతున్న సిద్ధం సభకు భారీగా తరలివెళ్లారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకులు రామాల శింగారెడ్డి, కేశవరపుజాలిరెడ్డి, మండల కన్వీనర్ పోతురాజు ల ఆధ్వర్యంలో తరలివెళ్లారు.

గుడ్లూరు: బాపట్ల జిల్లా మేదరమెట్ల వద్ద నిర్వహించిన సిద్ధం సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. మండల కన్వీనర్ కాపులూరి కృష్ణయాదవ్, జెడ్పీటీసీ కోరిశపాటి బాపిరెడ్డి, జేసీఎస్ కన్వినర్ గాజుల కిషోర్, జిల్లా కార్యవర్గ సభ్యులు గొర్ల రమేష్, బిల్లా రమణయ్య, చిట్టెల లక్ష్మీరవీంద్ర, వివిధ గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో తరలివెళ్లారు.

టంగుటూరు/మర్రిపూడి/జరుగుమల్లి: బాపట్ల జిల్లా మేదరమెట్ల వద్ద ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తలపెట్టిన సిద్ధం మహాసభకు వైఎస్సార్ సీపీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆధ్వర్యంలో టంగుటూరు, మర్రిపూడి, సింగరాయకొండ, కొండపి, జరుగుమల్లి, పొన్నలూరు మండలాల నుంచి కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు సిద్ధం సభకు ఉత్సాహంగా కదం తొక్కారు.


ఉలవపాడు నుంచి సిద్ధం సభకు సభకు బయలుదేరిన వాహనాలు


నందనవనం నుంచి సిద్ధం సభకు తరలివెలుతున్న నేతలు, కార్యకర్తలు


టంగుటూరులో వాహన శ్రేణిని ప్రారంభిస్తున్న మల్లవరపు రాఘవరెడ్డి


సీఎస్‌పురం నుంచి సిద్ధం సభకు తరలివెలుతున్న నేతలు


కొండపి మండలం గుర్రపడియ నుంచి సిద్ధం సభకు బయలుదేరిన పార్టీ శ్రేణులు


సిద్ధం బస్సులను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ తిరుపతిరెడ్డి


సింగరాయకొండ మండలం నుంచి వెళ్తున్న పార్టీ నేతలు


పామూరు నుంచి సిద్ధం సభకు తరలుతున్న పార్టీ శ్రేణులు


జరుగుమల్లి మండలం నుంచి సభకు వెళ్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు


పీసీపల్లి నుంచి తరలివెళ్తున్న నాయకులు, కార్యకర్తలు

ఘనంగా గంధ మహోత్సవం


దర్గాలో ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, చైర్మన్ గఫార్

- ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: చరిత్రకు సాక్షిగా పట్టణంలోని ఒంగోలు బస్టాండ్‌లో శ్రీ హజరత్ సయ్యద్ బాదుషా పాశ్చాహుస్సేని గంధమ హోత్సవం ఆదివారం రాత్రి వైభవంగా జరిగాయి. పాశ్చాహుస్సేని ఉరుసు సందర్భంగా దర్గాను విద్యుత్ దీప పూల అలంకరణలతో తీర్చిదిద్దారు. కుల, మత వర్గాల కతీతంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్గాలు పూజలు చేశారు. మొక్కు బడులు ఉన్నవారు ఎంతో నియమ నిష్ఠలతో హాజరత్ వారికి పూల్ చాదర్, పూజా వస్త్రం సమర్పించారు. గంధమహోత్సవం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, సంగీత విభావరి కార్యక్రమాలు జరిగాయి. గంధ మహోత్సవం సందర్భంగా కనిగిరి ఎమ్మెల్యే, కందుకూరు నియోజకవర్గ సమన్వయకర్త బుర్రా మధుసూదన్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ దంపతులు, కౌన్సిలర్ సయ్యద్ రిజ్వానా ఖాలక్ దంపతులు దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంతో భక్తి శ్రద్ధలతో దర్గాలు ప్రార్థనలు చేసి, హజరత్ వారికి పూల్ చాదర్, పూజా వస్త్ర, నైవేద్యం సమర్పించారు. పూజల్లో కో ఆప్షన్ సభ్యులు చింతం శ్రీనివాసుల యాదవ్, గంగసాని హుస్సేన్ రెడ్డి, న్యాయవాది హన్ను, సుమైర్, ఏఎంసీ డైరక్టర్ బొట్టు శ్రీను, చెరుకూరి చిన కాశయ్య, ద్రోణాదుల చెంచులు, అంజుమన్ కమిటీ అధ్యక్షుడు ఎస్‌కే అబ్దుల్ లతీఫ్, మాజీ వార్డు సభ్యుడు సయ్యద్ రసూల్, దర్గా కమిటీ నాయకులు ఎస్‌కే సుభాని, ఎస్‌కే ఖాశింసా, సయ్యద్ నాయబా, సయ్యద్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

ప్రలోభపెట్టి టీడీపీ కండువా వేశారు


మాల్యాద్రికి టీడీపీ కండువా కప్పుతున్న ఉగ్ర


సిద్ధం సభకు వెళ్తున్న మాల్యాద్రి

పీసీపల్లి: టీడీపీ కనిగిరి అభ్యర్థి ఉగ్ర గత పది రోజులుగా టీడీపీలో పెద్ద ఎత్తున ప్రజలు చేరుతున్నారని అబద్ధ ప్రచారాలు చేసుకుంటున్నారు. అయితే ప్రచారం చేసుకునేందుకే కొంత మందిని ప్రలోభపెట్టి పార్టీ కండువాలు కప్పుతున్నారు. ఈ క్రమంలో మండల పరిధిలోని కోదండరామాపురానికి చెందిన ఉప్పుగండ్ల మాల్యాద్రి టీడీపీలో చేరినట్లు ఉగ్ర నరసింహారెడ్డి పార్టీ కండువా కప్పాడు. అయితే మాల్యాద్రి ఆదివారం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధం సభకు తరలివచ్చాడు. ఈ సందర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన ఉగ్ర నియోజకవర్గంలో చేయని అవినీతి లేదని, తనను ప్రలోభపెట్టి టీడీపీ కండువా కప్పాడని చెప్పారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో తన కుటుంబం బాగా లబ్ధి పొందిందని, జీవితాంతం జగనన్నకు రుణపడి ఉంటానని తెలిపారు.

మంత్రి సురేష్‌కు పాస్టర్ల మద్దతు


పొందూరులో మంత్రి సురేష్‌కు మద్దతు తెలుపుతున్న పాస్టర్లు, సంఘం నాయకులు

టంగుటూరు: రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కు పాస్టర్ల తరపున మద్దతు తెలియజేస్తున్నట్లు పాస్టర్ల కమిటీ ప్రతినిధులు పాస్టర్ ఇండ్లా కోటేశ్వరరావు, ఎం.అశోక్ తెలిపారు. మండలంలోని పొందూరు ఎస్టీపీఏ ప్రార్థన మందిరంలో మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కు మద్దతుగా పాస్టర్ల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మంత్రి సురేష్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని 150 మంది పాస్టర్లు, విశ్వాసులు, కమిటీ ప్రతినిధులు ఏకగ్రీవ తీర్మానం చేశారు.

హెచ్ఐవీ బాధితులకు పింఛను పంపిణీ



సింగరాయకొండ చర్చిలో విశ్వాసులతో ఆదిమూలపు విశాల్

సింగరాయకొండ(మర్రిపూడి): సింగరాయకొండ మండల కేంద్రంలోని బాల యోగినగర్‌కు చెందిన పెనియేలు మిషన్ చర్చిని ఆదివారం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి, నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తనయుడు విశాల్ సందర్శించారు. ఈ సందర్భంగా హెచ్ఐవీ బాధితులు 150 మందికి విశాల్ చేతులమీదుగా పింఛను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేయడమే తమ కర్తవ్యమన్నారు. తన తండ్రి సురేష్ ఏ నియోజకవర్గంలో గెలుపొందినా అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో క్రీస్తు విశ్వాసుల మద్దతు మంత్రి సురేష్‌కేనని పాస్టర్ అశోక్ ఆధ్వర్యంలో తీర్మానం చేశారు. కార్యక్రమంలో రేణుమాల జక్రయ్య, బ్రదర్ రాయి, సింగరాయకొండ, జరుగుమల్లి, టంగుటూరు మండలాల క్రైస్తవులు పాల్గొన్నారు.

వైభవంగా నీలకంఠేశ్వరుని కల్యాణం


ఉలవపాడులో నీలకంఠేశ్వరుని కళ్యాణం.


హాజరైన భక్తులు

ఉలవపాడు: మండల కేంద్రమైన ఉలవపాడులో నీలకంఠేశ్వరస్వామి దేవస్థానంలోకళ్యాణంవైభవంగా జరిగింది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేకపూజలు అందుకున్న నీలకంఠేశ్వరునికి వేదపండితులు కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. కైకాలశెట్ల భక్త బృందం ఆధ్వర్యంలో కళ్యాణం జరిపించారు.

సావిత్రిబాయి పూలేకి ఘన నివాళి


సావిత్రిబాయి పూలేకి పూలమాలలు వేస్తున్న టీచర్లు

టంగుటూరు: మండలంలోని జమ్ములపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సావిత్రిబాయి పూలే గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.